# ఉద్యమ కెరటం

నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY

www.udyamakeratam.com



ఉద్యమ కెరటం
రిపోర్టర్లు కావలెను
ఉద్యమ కెరటం దిన పత్రిక లో పని చేయుటకు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల రిపోర్టర్లు కావలెను.
మీ ప్రాంతాలకు సంబంధించిన రాజకీయాలు, సామాజిక, ఇతర అంశాల పై
లోతైన విశ్లేషణలు, రాయగల సామర్థ్యం కలిగి ఉండాలి.
ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబర్, ఈ-మెయిల్‌కు తమ బయోడేటాను పంపగలరు.
సెల్: 9030717172
E-mail: udyamakeratamtelugudaily@gmail.com



1.1.2025 బుధవారం Wednesday | సంపుటి (Volume): 1 సంచిక (Issue) : 242 | పేజీలు : 9 Pages : 9 | వెల: 5 RNI: TELTEL12329 | Published from : Asifabad, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy




## సమిష్టి కృషితో వికసిత భారత్

### కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మోడీ

న్యూఢిల్లీ,డిసెంబర్ 31 : నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. 'సమష్టిగా ప్రయాత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.

### ఫార్ములా-ఈ రేసు కేసులో

## ముగిసిన విచారణ

తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
మధ్యంతర ఉత్తర్వులు పొడిగించిన హైకోర్టు



02




ఈ నూతన సంవత్సరం నూతన ఆలోచనలు, నూతన అవకాశాలతో మీ జీవితంలో వెలుగులు నింపాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..
- ఎడిటర్



# 4న కేబినేట్

## రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ

■ యాదగిరిగుట్ట బోర్డుపై చర్చకు అవకాశం ■ రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ

హైదరాబాద్, డిసెంబర్ 31 : తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచి వాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగ దు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశ ముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశ ముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీక రణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్న ట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాద గిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

మిగతా 2 లో




## ప్రజా పాలనలో మంచే చేస్తున్నాం

- నల్లగొండ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి సమీక్ష
- ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్‌తో 4 లక్షల ఎకరాలకు నీరు
- దశాబ్దాల కలను నెరవేర్చడంలో అశ్రద్ధ వద్దు
- అధికారులకు సూచించిన మంత్రి కోమటిరెడ్డి

03

## మండలి సమావేశం జరపకపోవడం బాధాకరం


- సీఎం రేవంత్ రెడ్డికి మధుసూదనాచారి లేఖ



02

## రైతు భరోసాపై ఇంకా నిర్ణయించలేదు

విధివిధానాలపై చర్చిస్తున్నాం: తుమ్మల



02

### కేటీఆర్‌ను ఓ రెండు రోజులు

## ఎంజాయ్ చేయనీయండి

- కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు

02



### భగీరథమ్మ చెరువులో ఆక్రమణల

## కూల్చివేత

ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా

02



## సీఎంతో చర్చల్లో రహస్యమేమీ లేదు



- బహిరంగంగానే సినీ ప్రముఖుల భేటీ
- కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్‌రాజ్ ఆవేదన

**హైదరాబాద్, డిసెంబర్ 31:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అన్నారు. సిఎం రేవంత్‌తో జరిగిన సమావేశం అందరికి తెలిసిందేనని అన్నారు.

మిగతా 2 లో

### ఏటా ఫీజుల పెంపుతో

## విద్యార్థులపై భారం

- ప్రైవేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వం ఉదాసీనత
- విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



04

## సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

అప్పుడే ఏర్పాట్లు చేపట్టిన ఆర్టీసీ



04

## నా తెలంగాణలో బువ్వ కోసం ఏడ్పులా

- పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

03





02

## దల్లేవాల్‌కు వైద్య సాయం

- మరింత గడువు కోరిన పంజాబ్ ప్రభుత్వం
- జనవరి 2కు విచారణ వాయిదా వేసిన సుప్రీం



# ఫార్ములా-ఈ రేసు కేసులో ముగిసిన విచారణ

**హైదరాబాద్, డిసెంబర్ 31 :** ఫార్ములా–ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా – ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ – కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# భగీరథమ్మ చెరువులో ఆక్రమణల కూల్చివేత

## ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా



**హైదరాబాద్, డిసెంబర్ 31 :** హైదరాబాద్ ఖాజాగూడ భగీరథమ్మ చెరువులోని అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కుల్చివేస్తున్నారు ఖాజాగూడా భగీరథమ్మ చెరువు ఆక్రమమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇటీవలే భగీరథమ్మ చెరువులోని ఆక్రమణలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ క్రమంలో డిసెంబర్ 31న బఫర్ జోన్ లో ఏర్పాటు చేసిన షెడ్లు,ఆక్రమణలను కూల్చివేసింది.నాలుగు ఎకరాల్లో ఆక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారు. 20కి పైగా దుకాణాలను తొలగించారు. నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలను ఎలా ఖాళీ చేయాలంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను తొలగిస్తోంది.

# కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్ట్ పూర్తి కాలే

## మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 31 :** కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తిగా నిర్మాణం చేయలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి... నామమాత్రం ఆయకట్టు మాత్రమే చేశారని చెప్పారు. ప్రాజెక్టులపై ఆయన జలసౌధలో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..పాలమూరు రూ.27వేలు, సీతారామ ప్రాజెక్టు రూ.8వేలు ఖర్చు చేసి ఒక్క ఎకరా ఆయకట్టు కూడా ఇవ్వలేదన్నారు. 800 టీఎంసీల తెలంగాణకు 299 టీఎంసీ, ఆంధ్రాకు 519 టీఎంసీ గతంలో ఒప్పుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 500 టీఎంసీ నీళ్ల కోసం సర్కార్ ÷ట్ చేస్తోందని చెప్పారు. సమక్క సారలమ్మ 44 టీఎంసీలు త్వరలోనే క్లియర్ కాబోతున్నాయన్నారు.. రాబోయే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో కొత్త ఆయకట్టు తేవాలని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 18వందల లష్కర్‌లను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించబోతున్నామని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు.ఇరిగేషన్ శాఖలో పదోన్నతులు వచ్చే పది నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అధికారులు బాధ్యతగా ఉండకపోతే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ ఏఈని సస్పెండ్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

మొదటి పేజీ తరువాయి



యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాంతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రా యాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది.

# రైతు భరోసాపై ఇంకా నిర్ణయించలేదు

## విధివిధానాలపై చర్చిస్తున్నాం: తుమ్మల



**ఖమ్మం,డిసెంబర్ 31 :** రైతు భరోసా మీద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు భరోసా మీద ఎలాంటి నిబంధనలు కానీ పంట వేయనటువంటి రైతులను తగ్గించటం కోసం చేసే ప్రయత్నం కానీ తమ ప్రభుత్వం ఇంత వరకు ఏ విధమైన ఆలోచన చేయలేదని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీ కేవలం విధి విధానాల మీద చర్చించడం మాత్రమే చేశామన్నారు. సత్తుపల్లి శివారు వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏడాది పాలనలో రూ. 21 వేల కోట్ల రుణమాఫీ, రూ.7,625 వేల కోట్ల రైతు బంధు, రూ. 3 వేల కోట్ల రైతు భీమా ఇచ్చిందని ప్రకటించారు. సన్న ధాన్యానికి బోనస్ ఇచ్చామని స్పష్టం చేశారు. పంట వేసిన ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలనేదే స్థూలంగా తమ ప్రభుత్వం ఆలోచన అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ నిమిషం వరకు రైతు భరోసాపై ఎలాంటి నిర్ణయం చేయనటువంటి ప్రభుత్వంపై ప్రసార సాధనాల ద్వారా కానీ ప్రతి పక్షాలు దుష్ప్రచార చేసే ఆలోచన చేయొద్దని తెలిపారు. రైతు భరోసాపై తాము చేసిన చర్చల ఫలితాలను కేబినెట్‌లో పెడతామని అన్నారు. రైతు భరోసాపై కేబినెట్ నిర్ణయమే తుది నిర్ణయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.



# మండలి సమావేశం జరపకపోవడం బాధాకరం

## రేవంత్ రెడ్డికి మధుసూధనాచారి లేఖ

**హైదరాబాద్, డిసెంబర్ 31 :** దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపే క్రమంలో మండలి సమావేశం ఏర్పాటు చేయకపోవడం విచారకరమని తెలుపుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి బహిరంగ లేఖ రాశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు శాసన మండలిని సమావేశపరచకపోవడం భాధాకరమని మధుసూదనాచారి తన లేఖలో పేర్కొన్నారు. పెద్దల సభకు సుదీర్ఘ కాలం పని చేసిన మన్మోహన్ సింగ్‌కు రాష్ట్రంలోని పెద్దల సభ సంతాపం తెలిపితే సముచితంగా ఉండేదని ఆయన తెలిపారు. ఇది తన అభిప్రాయం కాదు శాసనమండలి హృదయ వేదన అని మధుసూదనాచారి పేర్కొన్నారు. శాసన మండలిని చిన్న చూపు చూడటం తగదు. భవిష్యత్‌లో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదు అని రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మధుసూదనాచారి సూచించారు.

# కేటీఆర్‌ను 2 రోజులు ఎంజాయ్ చేయనీయండి



హైదరాబాద్, డిసెంబర్ 31 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి అని అన్నారు. కొత్త సంవత్సరం రోజు కేటీఆర్‌ను బాధ పెట్టకండి అని చెప్పారు. న్యూ ఇయర్ రోజు ఎంజాయ్ చేయనీయాలని అన్నారు. కేటీఆర్ గురించి 3, 4 వ తేదీల్లో చూద్దామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. జలసౌధలో మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ పార్లమెంటు పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్‌బీసీప్రాజెక్ట్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని హెచ్చరించారు. కాంట్రాక్టర్ పని చేయకపోతే సంబంధిత మంత్రికి చెప్పాలన్నారు. దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయొద్దని వార్నింగ్ ఇచ్చారు. అధికారులు సీరియస్‌గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చని చెప్పారు. నల్గొండను రాబోయే నాలుగేళ్లలో ఉభయ గోదావరి జిల్లాలను మించి సస్య శ్యామలం చేస్తామని అన్నారు. ఆంధ్ర పాలకులే నల్గొండకు న్యాయం చేశారని చెప్పారు. పదేళ్లు నల్గొండ జిల్లాకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. వేముల ప్రశాంత్ రెడ్డి ఫామ్ హౌస్‌కు, ప్రగతి భవన్‌కు మంత్రిగా పనిచేశారని విమర్శించారు. ఆయనకు రోడ్ల గురించి ఏం తెలుసు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు.

# సీఎంతో చర్చల్లో రహస్యమేమీ లేదు

## అంతా బహిరంగంగానే సినీ ప్రముఖుల భేటీ

## కెటిఆర్ వ్యాఖ్యలపై దిల్‌రాజ్ ఆవేదన



**హైదరాబాద్, డిసెంబర్ 31:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అన్నారు. సిఎం రేవంత్‌తో జరిగిన సమావేశం అందరికి తెలిసిందేనని అన్నారు. ఇందులో రహస్యం ఏదీ లేదని అంటూ..ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ‘సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదు.. అందరికీ తెలిసే జరిగింది. తెలుగు చిత్రపరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల చిత్రపరిశ్రమ చాలా సంతృప్తిగా ఉంది. తెలంగాణ అభివృద్ధి పయనంలో చిత్రపరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం కోరారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని చిత్రపరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించాం. అనవసర వివాదాల్లోకి చిత్ర పరిశ్రమను లాగి, పరిశ్రమకు లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని మా మనవి. రాజకీయ దాడి, ప్రతిదాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దని అందరినీ కోరుతున్నాం. లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోన్న చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నాం‘ అని దిల్ రాజు పేర్కొన్నారు. సోమవారం భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడుతూ... సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై మరోసారి స్పందించారు. కేవలం ప్రచారం కోసం, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే సినిమా వాళ్ల గురించి సీఎం రేవంత్ రెడ్డి అలా మాట్లాడారని పేర్కొన్నారు. అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం పాకులాడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి.. సినిమా వాళ్లతో సెటిల్ చేసుకొని ఇప్పుడు ఏం మాట్లాడట్లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు స్పందించారు.

# దల్లేవాల్‌కు వైద్య సాయం

## మరింత గడువు కోరిన పంజాబ్ ప్రభుత్వం

## జనవరి 2కు విచారణ వాయిదా వేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 31 :** రైతుల డిమాండ్ల సాధనకై రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 36 రోజులుగా అమరణ నిరహార దీక్ష కొనసాగిస్తున్నారు. దీంతో ఆయన ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుండటం తో తగిన వైద్య సహాయం అందించాలని డిసెంబర్ 20న సుప్రీంకోర్టు పంజాబ్ సర్కార్ కి ఆదేశాలు జారీ చేసింది. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించడానికి తమకు మరింత సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో.. దానికి ఒప్పుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది. అయితే, పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్లతో నవంబర్ 26 నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్– హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం దగ్గర దీక్ష చేపట్టారు. దీంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తక్షణమే వైద్య సహాయం అందించాలని అత్యున్నత న్యాయస్థానం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. కానీ, దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయి.. కనీసం ఐవీ ఫ్లూయిడ్స్‌నైనా ఇవ్వడానికి అవకాశం రావడం లేదని సుప్రీంకోర్టు ముందు పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తం చేసింది. కాగా, బలవంతంగా తరలిస్తే ఇరువైపులా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టులో పంజాబ్ సర్కార్ తేల్చి చెప్పింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని అడగటంతో.. ప్రభుత్వం విన్నపం మేరకు కోర్టు మరో మూడు రోజుల గడువు ఇచ్చిందని పంజాబ్ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ వెల్లడించారు. నిరసన తెలియజేస్తున్న రైతులతో అధికారులు చర్చలు కొనసాగిస్తున్నారు.. దల్లేవాల్‌ను సమీపంలోని తాత్కాలిక ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

ఉద్యమ కెరటం
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
బుధవారం
1 జనవరి 2025


# ప్రజా పాలనలో మంచే చేస్తున్నాం

- నల్లగొండ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి సమీక్ష
- ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్‌తో 4 లక్షల ఎకరాలకు నీరు
- దశాబ్దాల కలను నెరవేర్చడంలో అశ్రద్ధ వద్దు
- అధికారులకు సూచించిన మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్ 31 :** తెలంగాణకు 2024లో చాలా మంచి జరిగిందని.. ప్రజాపాలనలో ప్రజలకు మంచి చేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖలో పూర్తి పారదర్శకత విధానాలు అమలు చేస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. నల్గొండ లోకసభ స్థానం పరిధిలోని నీటిపారుల ప్రాజెక్టులపై జలసౌధలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఉత్తమ్ సమీక్షించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇంజినీర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్ట్ అని, ఎస్ఎల్‌బిసి, బ్రాహ్మణవెళ్ళాంల నాకు ప్రథమ ప్రాధాన్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని, కాంట్రాక్టర్ పని చేయకపోతే మంత్రిరికి చెప్పాలన్నారు. నల్గొండ ప్రజల దశబ్దాల కల ఎస్ఎల్‌బిసి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయకండని ఆయన సూచించారు. సీరియస్ గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చన్నారు. ఎస్ఎల్‌బిసి ఒక వరల్డ్ వండర్.. అది పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుందని, చాలా భాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. మా బ్రదర్ 26 బోర్లు వేసినా నీళ్లు రాలేక పంట వదిలేశారు.. నల్గొండ అంత విపత్కర పరిస్థితిలో ఉందని, ముఖ్యమంత్రి , ఇరిగేషన్ మంత్రి , డిప్యూటీ సీఎం అందరూ సపోర్ట్ చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అమెరికా ఇంజనీర్లతో కలిసి పనుల్ని వేగవంతం చేయండని, ప్రాజెక్ట్ కోసం ఏం కావాలన్నా చేసే మంత్రిగా నేనున్నానన్నారు. చిన్న చిన్న సమస్యలతో పనులు ఆపడంపై సీరియస్ అయిన మంత్రి కోమటిరెడ్డి.. ఎంత ఆలస్యం అయితే అంత ఖర్చులు పెరుగుతాయన్నారు. అమెరికన్ ఇంజినీర్లు ఆనాడు మిషన్ అమర్చిన రోజు 3 మూడు రోజులు ప్రాజెక్ట్ దగ్గరే ఉన్నానని, అదిపూర్తి అయితే, ఫర్ షోర్ నుంచి. నీళ్లు తీస్కోవచ్చన్నారు. ఈ ప్రాజెక్టుల విషయంలో నిధుల కొరత రాకుండా చూస్తున్నానని కోమటిరెడ్డి అన్నారు.

# నా తెలంగాణలో బువ్వ కోసం ఏడ్పులా

- పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 31 (ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ సర్కార్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. అన్నపూర్ణ వంటి నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా అని ఆవేదన వ్యక్తం చేశారు. 1.50 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన నా తెలంగాణలో పట్టెడన్నం కోసం పసిబిడ్డలు ఆర్తనాదాలు చేస్తున్నారని అన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలన మూలంగా ఆకలిచావులు, ఆత్మహత్యలు, వలసలు, అంబలి కేంద్రాలకు నిలయమైన తెలంగాణను పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే అన్నపూర్ణగా నిలిపామని గుర్తు చేవారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నమో రామచంద్రా అని ఆకలి కేకలు వినిపించే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. కానీ ఇప్పుడు అదే విద్యార్థులు గుప్పెడన్నం కోసం నేడు గుండెలవిసేలా రోదిస్తున్నారు.. సిగ్గు సిగ్గు అని విమర్శించారు. ఇది పాలకుల పాపం కానీ.. విద్యార్థులకు శాపంగా మారిందని చెప్పారు. జాగో తెలంగాణ జాగో అని ప్రజలకు పిలుపునిచ్చారు.

### మహనీయులను అవమానించడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ పర్యటనపై కేటీఆర్ మండిపడ్డారు. దేశం కోసం సర్వస్వం ధారపోసిన నేతలను అవమానపరిచే డీఎన్ఏ కాంగ్రెస్‌లోనే ఉందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే మహనీయులను అవమానపరచడం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం మొత్తం విషాదంలో మునిగిపోయిన ఈ సమయంలో.. రాహుల్‌గాంధీ వియత్నాం పర్యటనకు వెళ్లడం ఆశ్చర్యకరంగా ఉందని కేటీఆర్ అన్నారు. గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ చేసిన అవమానాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని పేర్కొన్నారు. తమ పార్టీ, దేశం కోసం తమ జీవితాలను ధారపోసిన మహనీయులను అమానించడం కాంగ్రెస్‌కు అలవాటే అని విమర్శించారు.

# కనీసం జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు

### డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కష్టాలు తెచ్చింది : హరీశ్‌రావు



**హైదరాబాద్, డిసెంబర్ 31:** పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6 వేల మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అయినా ఆర్పీల పెండింగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఏటా ఫీజుల పెంపుతో విద్యార్థులపై భారం

### ప్రైవేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వం అజమాయిషీ • విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి



**హైదరాబాద్, డిసెంబర్ 31 :** ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుందని విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రతి ఏడాది ఫీజు పెంచులను కోవడం సమంజసం కాదన్నారు. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలని, ప్రభుత్వానికి తాము సిఫార్సు చేస్తున్నామని తెలిపారు. పిర్యాదులు స్వీకరణ పరిష్కారం కోసం అధికారాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలన్నారు. మాతృ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదని ఆకునూరి మురళీ పేర్కొన్నారు. 'ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుంది. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలి. ఈ విషయమై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నాం. ప్రైవేట్ విద్యా సంస్థలను స్ట్రీమ్ లైన్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. ప్రైవేట్ స్కూల్స్ అసంబద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఒక స్కూల్లో అప్లికేషన్ ఫీజు రూ.4,500గా ఉంది. స్కూల్స్ సేల్స్ యాక్టివిటీ నుండి పూర్తిగా బయటకు రావాలి. ప్రభుత్వం ఆ వైపున చర్యలు తీసుకుంటుంది. పిర్యాదులు స్వీకరణ పరిష్కారం కోసం అధికారాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలి' అని విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. 'మాతృ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో కొన్ని మంచి అంశాలు ఉన్నాయి. ప్రతి ఏడాది ఫీజు పెంచుకోవాలని అనుకోవడం సమంజసం కాదు. స్కూల్లోకి ఎఫ్డీఐలు కూడా వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి లేక రాస్తాము. స్కూల్లను కేటగిరీలుగా విభజిస్తాం. ఒక వారంలో ప్రభుత్వానికి రిపోర్ట్ ఇస్తాము' అని విద్యా కమిషన్ ఛైర్మన్ తెలిపారు.

# సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

### అప్పడే ఏర్పాట్లు చేపట్టిన ఆర్టీసీ

**హైదరాబాద్, డిసెంబర్ 31:** సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. హైదరాబాద్ నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక బస్సులను నడుపనుంది. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6,432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది. గతేడాది సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక రూపొందించగా.. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో 5,246 బస్సులను నడిపింది. గత సంక్రాంతి అనుభవాల దృష్ట్యా ఈసారి 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9 నుంచి 15 వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్‌బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరనున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను ఆర్టీసీ నియమించింది. అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమహేంద్రవరం, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగు పయనమయ్యే వారి కోసం కూడా ప్రత్యేక బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది. ఈ సంక్రాంతికి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంచేలా ఎ÷-లాన్ చేస్తోంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లో ఉంటుందని తెలిపింది. ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని వివరించింది. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను చేసుకోవాలని పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ 040-69440000, 040-23450033 నంబర్లకు సంప్రదించాలని సూచించింది.

## శ్రీశైలం ప్రాజెక్టుపై పెత్తనానికి
# చంద్రబాబు ఎత్తులు

- నీటిని తరలించుకు పోయే కుట్రలు • మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్



**మహబూబ్‌నగర్, డిసెంబర్ 31:** శ్రీశైలం ప్రాజెక్టుపై పెత్తనం చలాయించి నీళ్లను తరలించుకు పోయేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా ఇస్తామని చెప్పిన ప్రధాని మోడీ ఇప్పుడు ఆ ఊసే ఎత్తకపోవడం విడ్డూరమన్నారు. ఇంత అన్యాయం జరుగుతున్నా ఇదే జిల్లాకు చెందిన సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. ప్రాజెక్టును పూర్తిచేస్తే ఉమ్మడి మహబూబ్‌నగర్ సస్యశ్యామలం అవుతుందని, సీఎంకు చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, ఏపీ ప్రభుత్వంతో చర్చించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యాచరణ ప్రకటిస్తామని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ పాలనలో 90 శాతం నిర్మించిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడంపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం వహిస్తున్నదని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. రేవంత్ ఏడాది పాలనలో ప్రతి పక్షాలు, రైతులపై కేసులు పెట్టడం, డైవర్షన్ డ్రామాలు తప్ప సాధించిందేమీ లేదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ హయాంలో పర్యావరణ, అటవీ అనుమతులు సాధించి, అహోరాత్రులు శ్రమించి నిర్మించిన ప్రాజెక్టు ద్వారా నీళ్లు వచ్చే పరిస్థితి లేదని మీడియాలో దుష్ప్రచారం జరగడం ఆందోళన కలిగిస్తున్నదని వాపోయారు. అధికారంలోకి రాగానే ఈ ప్రాజెక్టు ద్వారా 12 లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఏపీ సర్కారు ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేసినా, కేంద్రం డీపీఆర్‌ను వెనక్కి తీసుకున్నా ఎందుకు పట్టించుకోవడంలేదని నిలదీశారు.

# అడ్డగోలు హామీలతో మోసం చేసిన రేవంత్‌రెడ్డి

### రైతులను రాబందుల్లా దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్, డిసెంబర్ 31 :** అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని వర్గాలను నట్టేట ముంచుతుందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయకపోగా కాంగ్రెస్ రాబందులు ఉల్టా రైతులనే దోపిడీ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జోగులాంబ జిల్లా ఐజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్ కింద పండించిన వరి ధాన్యాన్ని గవర్నమెంట్ ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. చాలా చోట్ల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల అకౌంట్‌ను తమ గుప్పిట్లో పెట్టుకొని ఇదే అదనుగా ఐకేపీ సెంటర్ల దగ్గర కాంగ్రెస్ నాయకులు రైతులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారు. క్వింటాల్‌కు నాలుగు కిలోల చొప్పున తక్కువ తూకం వేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఒక ఎకరం 30 క్వింటాలు దిగుబడి వస్తుంది.. కావున క్వింటాల్‌కి నాలుగు కిలోల చొప్పున తీసివేస్తే ఒక ఎకరం మీద రైతు రూ. 3500లు నష్టపోతున్నారు. మళ్లీ హమాలీ పేరిట క్వింటాల్ చొప్పున రూ. 46 వసూలు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం సగటున ఒక ఎకరానికి ఐకేపీ సెంటర్ల ద్వారా గవర్నమెంట్‌కి విక్రయిస్తే రూ. 4880లు రైతులు నష్టపోతున్నామని ఇక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కేసీఆర్ గవర్నమెంట్‌లో ఎకరాకు పెట్టుబడి సహాయంగా రూ. 5000 అందజేస్తే రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌లో ఉల్టా ఎకరాకు రూ. 4880 నష్టపోతున్నారు. మొత్తం రైతుల నుండి దోచుకున్న సొమ్ము ఎకరాకు దాదాపు పదివేల రూపాయలన్న మాట! ఇట్ల గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రైతులను ఇంకా ఎన్ని చోట్ల దోచుకుంటున్నారో ఈ కాంగ్రెసు కేడీలు! ఒక కన్నేసి ఉంచండి. రైతన్నలారా, తస్మాత్ జాగ్రత్త!! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# పట్నం నరేందర్‌రెడ్డికి మరోమారు నోటీసులు

### బొంరాస్ పేట పోలీసులు నోటీసులు జారీ

**వికారాబాద్, డిసెంబర్ 31 :** బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి బొంరాస్ పేట పోలీసులు నోటీసులు జారీ చేశారు. కాంగ్రెస్ నేత శేఖర్‌పై రోటిబండ తండా వాసుల దాడి ఘటనలో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. జనవరి 2వ తేదీన బొంరాస్ పేట పీఎస్‌కు రావాలని పోలీసులు ఆదేశించారు. ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయకుండా పట్నం నరేందర్ రెడ్డి ఇప్పటికే ముందస్తు బెయిల్ పొందారు. కాగా, కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో అధికారులపై దాడి ఘటన తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటుపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై గ్రామస్తులు దాడి చేయడం సంచలనం సృష్టించింది. ఈ దాడికి మాస్టర్ మైండ్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డేనని ఆరోపించిన పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఈ కేసులో దాదాపు నెల రోజుల పాటు పట్నం చర్లపల్లి జైలులో ఉన్నారు. అనంతరం హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుండి బయటకు వచ్చారు. ఈ క్రమంలోనే మరో కేసులో నరేందర్ రెడ్డికి పోలీసులు నోటీసులు ఇవ్వడం గమనార్హం.

## కొత్త సంవత్సరం అంటే
# క్లబ్బులు.. పబ్బులేనా : రాజాసింగ్

**హైదరాబాద్, డిసెంబర్ 31 :** కొత్త సంవత్సరం పేరుతో గోవాతో పాటు క్లబ్, పబ్బులకు వెళ్లడమేనా? మన సంస్కృతి అని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. నూతన సంవత్సర వేడుకలను బ్రిటీష్ పాలకులు మనపై రుద్ది వెళ్లారన్నారు. 'మనకి కొత్త సంవత్సరం జనవరి ఒకటో తారీఖు కాదు. ఉగాది మనకి కొత్త సంవత్సరం. దానినే మన భవిష్యత్తు తరాలకు అలవాటు చేయాలి. నూతన సంవత్సర వేడుకల పేరుతో రాబోయే తరాలకు విదేశీ కల్చర్‌ను అలవాటు చేస్తున్నారు. డిసెంబర్ 31, జనవరి 1న కొత్త సంవత్సరం ఈవెంట్స్ పేరుతో ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు'అని రాజాసింగ్ పేర్కొన్నారు.

# చరిత్రలోకి జారుకున్న 2024




## కొత్త అడుగుల్లోకి ప్రవేశించిన ప్రపంచం

### నూతన సంవత్సరంలోకి తొలిగా కిరిబాటి దీవులు

### తరవాత క్రమంలో న్యూజిలాండ్ ప్రవేశం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 31 :** ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్రగా మిగలనుంది.అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని.. కొత్త అడుగులు వేయడానికి ప్రపంచం సిద్ధం అవుతోంది. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి ప్రవేశించింది. న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు సిద్ధమయ్యారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా మొదలు అయ్యాయి. ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలవుతుంది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెడుతుంది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి. సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్‌తో పాటు శ్రీలంకలోనూ జనవరి ఒకటి వస్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతో పాటు కాంగో, అంగోలా, కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు. రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.





## వాయు పుత్రుడికి వడల మాల

### విభిన్నంగా హనుమజ్జయంతి
### తమిళనాట వింత సంస్కృతి

**చెన్నై, డిసెంబర్ 31 :** హిందువులు జరుపుకునే పండగలలో హనుమాన్ జయంతి ఒకటి. అయితే ఈ హనుమాన్ జయంతిని ఒకొక్క రాష్ట్రంలో ఒకోక్క సారి జరుపుకుంటారు. తాజాగా తమిళనాడులోని ప్రముఖ నమక్కల్ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇక్కడ ఆంజనేయ స్వామి విగ్రహం 18 అడుగుల పొడవుతో దేశంలోనే పొడవైన హనుమాన్ విగ్రహాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచింది. ఈ భారీ హనుమాన్ విగ్రహం ఏక శిలా విగ్రహం. ఇది 5వ శతాబ్దం నాటిదని నమ్మకం. ఈ ఆలయాన్ని ద్రావిడ శైలిలో పాండ్య పాలకులు నిర్మించారు. ఆలయ గర్భాలయానికి పైకప్పు ఉండదు. ఆంజనేయుడు తన నడుములో ఖడ్గాన్ని ధరించి సాలిగ్రామంతో చేసిన మాల చేతపట్టుకుని భక్తులకు దర్శనం ఇస్తాడు. దక్షిణ భారతదేశంలో హనుమంతుడి ఆలయాల్లో వడమాల నైవేద్యం ప్రసిద్ధి చెందింది. అయితే ఇలా వడలను స్వామికి నైవేద్యంగా సమర్పించడం వెనుక పురాణ కథ ఉంది. హనుమంతుడు చిన్నతనంలో.. బాల భానుడి చూసి.. అది తినే వస్తువుగా భావించి ఇష్టపడి.. సూర్యుడిని పట్టుకోవడానికి ఆకాశంలో ఎగురుతూ వెళ్తున్నాడు. అదే సమయంలో రాహు గ్రహం.. గ్రహణం కోసం సూర్యుడిని పట్టుకోవడానికి వస్తున్నాడు. ఇరువు ఒకే సమయంలో సూర్యుడి వైపు పయనించడం మొదలు పెట్టినా.. ఈ రేసులో, హనుమంతుడు, వాయు నందనుడు సులభంగా గెలిచాడు. బాల హనుమంతుని శౌర్యం చూసిన రాహువు హనుమంతుడిని మెచ్చుకున్నాడు. అంతేకాదు హనుమంతుడికి ఒక వరం ఇచ్చాడు. హనుమంతుడిని పూజించే వారు మినప పప్పుతో చేసిన ఆహారాన్ని నైవేద్యంగా సమర్పిస్తే రాహు దోషం నుంచి ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నాడు. అయితే అలా సమర్పించే మినప పప్పు ప్రసాదం ఎలా ఉండాలో కూడా వివరించాడు. అందుకనే హనుమాన్ ఆలయాల్లో వడమాలలను భక్తులు సమర్పిస్తారు. అయితే ఈ వడమాలలోని వడల సంఖ్యకు నియమాలు లేవు.వాయుపుత్రుడి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా అలంకరించారు. భారీ వడమాలను స్వామివారికి సమర్పించారు. మిళనాడులోని సేలం సమీపంలోని నమక్కల్ లో ఉన్న హనుమంతుడి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామివారికి భారీ వడ మాలను సమర్పిమ్చారు. హనుమాన్ జయంతి వేడుకల నేపథ్యంలో మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పువ్వులతో అలంకరించారు. స్వామివారిని భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఇక్కడ ఉన్న ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను ప్రతి ఏడాది మార్గశిర నెల తొలి నక్షత్రం రోజున నిర్వహిస్తారు. వేకువజామున 18 అడుగుల పొడవున్న స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేయడంతో పాటు 1,00,008 వడల తో తయారు చేసిన మాలను అలంకరించారు. విశేష పూజల అనంతరం కర్పూర హారతినిచ్చారు. మధ్యాహ్నం కొబ్బరి నూనె, పాలు, పెరుగు, చందనం, శనగ పిండి, పంచామృతంతో అభిషేకం చేశారు. సాయంత్రం 4 గంటలకు ఆంజనేయ స్వామికి ముత్తంగి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# కొండాపూర్ అపార్ట్‌మెంటులో అగ్నిప్రమాదం



**హైదరాబాద్,డిసెంబర్ 31:** హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో మంగళవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజరాజేశ్వరీ కాలనీ గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లోని 9వ అంతస్తులో ఉన్న ఎ÷-లాట్‌లో మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో ప్లాట్‌లో ఎవరూ లేకపోవడంతో ముప్పు తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కొండాపూర్‌లోని గేలక్సీ అపార్ట్‌మెంట్స్ 9వ అంతస్తులో మంటలు చెలరేగాయి. గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు వ్యాపించినట్లుగా స్థానికులు చెబుతున్నారు. మహిళ బాల్కనీలో ఉండటంతో ప్రమాదం తప్పింది ఇంట్లో వంట చేస్తున్న సమయంలో గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి మంటలు వ్యాపించాయి. ఈ ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న నలుగురు కుటుంబ సభ్యులు ఉన్నారు. ఎగిసిపడుతున్న మంటలను చూసి భయభ్రాంతులకు గురై ఇంట్లో ఉన్నవారు కిందకు వచ్చేశారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. . ఘటనస్థలికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లోని బాలాపూర్ పరిధిలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. బిస్మిల్లా కాలనీలోని ప్లాస్టిక్ గోదాంలో మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగిసిపడుతున్నాయి. ఘటనస్థలికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళలనకు గురయ్యారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. పక్కనున్న వారిని అక్కడ నుంచి దూరంగా పంపించి వేస్తున్నారు.



# విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కీలకం

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కీలకమైన పాత్ర ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలెక్టర్ నూతనగా రూపొందించిన ఆరోగ్య కళాశాలలో భాగంగా మంగళవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశం మందిరంలో ఇంటర్ విద్యార్థుల కోసం రూపొందించిన అభ్యాస దీపికలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి, కళాశాల ప్రిన్సిపల్స్, అధ్యాపకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మూడు అంశాల పై చర్చించారు. డ్రగ్స్, విద్యార్థుల ఆత్మహత్య మరణాలు, కళాశాలల్లో టెలి -మనస్ ప్రోగ్రాం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల పైనే ఉందని వారిని మంచి మార్గంలో నడిపేందుకు, ఉన్నత శిఖరాలకు చేరుకొనేల కృషి చేయాలనీ అన్నారు.విద్యార్థుల్లో మంచి ఆరోగ్య అలవాట్లను, మార్పుకొరకు ఆరోగ్య పాఠశాల, కళాశాల రూపొందించడం జరిగిందనీ, ఆరు సూత్రాల పై అవగాహన కల్పించి , విద్యార్థులు పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు , పరీక్షల సమయం లో ఒత్తిడికి గురికాకుండా సజావుగా పరీక్షలు వ్రాసేందుకు , విద్యార్థుల యొక్క భవిష్యత్ ను తీర్చిదిద్దేందుకు ప్రణాళిక ప్రకారం అభ్యాస కరదీపికలు అర్థమయ్యేలా వివిధ ప్రిన్సిపల్స్, లెక్చరర్ల సహాయంతో రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ సబ్జెక్టుల పై తెలుగు, హిందీ, మ్యాథ్స్, కెమిస్ట్రీ, ఇంటర్నెట్, ఫిజిక్స్, చరిత్ర, తదితర వాటి పై అభ్యాస కరదీపికలు రూపొందించిన ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ లతో రూపొందించిన తీరును వారి మాటల్లోనే తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సి.రవీందర్, ప్రిన్సిపాల్ లు జే.గణేష్ కుమార్, కే.విఠల్, బి.భాగవండ్లు, కే.సుదర్శన్, ఏస్.సూర్యప్రకాష్, బి.శంకర్, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్ లు, లెక్చరర్లు, సబ్జెక్టు రిసోర్స్ పర్సన్ లు, తదితరులు పాల్గొన్నారు.

### నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 2025 వ సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబం ఆనందం తో గడపాలని, జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదల, కృషితో తో విజయాలను కైవసం చేసుకోవాలని ,నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపునుందించే సంవత్సరం కావాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1వ తేదీన ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు, తదితరులు బొకేలు, పుష్ప గుచ్చాలకు బదులు పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర సామగ్రి ఇవ్వాలని,వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# కిష్టాపురం గురుకులంలో విషాదం

**ఉరేసుకుని విద్యార్థి సాయివర్ధన్ మృతి**



**ఖమ్మం, డిసెంబర్ 31 :** ఖమ్మం జిల్లా కిష్టాపురం ఎస్సి గురుకులంలో విషాదం చోటుచేసుకుంది. ఇంటర్ విద్యార్థి సాయివర్ధన్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. సూసైడ్ నోటు ఎటువంటిది లభించలేదని పోలీసులు వెల్లడించారు. సాయివర్ధన్ స్వస్థలం ముదిగొండ అని పోలీసులు తెలిపారు. సోమవారం సదరు విద్యార్థి ఇంటి నుంచి కళాశాలకు వచ్చినట్టు సమాచారం. గతంలో సంగారెడ్డి మండలం కోత్లాపూర్ జ్యోతిబాపులే గురుకులంలో స్వాతి అనే విద్యార్థిని గత నెలలో ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. గురుకులాల్లో రోజుకో సంఘటన బయటకు వస్తోంది. పలు గురుకులాల్లో భోజనం చేసిన తరువాత విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. గతంలో గురుకులాల్లో విద్యార్థులను పాములు కాటేసిన విషయం వెలుగులోకి వచ్చింది.

# జూనియర్ కాలేజీలో కత్తితో వ్యక్తి దాడి



**పెద్దపల్లి, డిసెంబర్ 31:** పెద్దపల్లి జిల్లాలో ఘోరం జరిగింది. గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఓ గుర్తు తెలియని వ్యక్తి కత్తులు, తల్వార్‌లతో రెచ్చిపోయాడు. కంప్యూటర్ ల్యాబ్‌లో పని చేస్తున్న ఉద్యోగిపై కత్తి, తల్వార్‌తో విచక్షణారహితంగా దాడి చేశాడు. విద్యార్థులు చూస్తుండగానే ఈ ఘటన జరిగింది. భయంతో విద్యార్థులు పరుగులు పెట్టారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఉద్యోగిని చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బాధితుడిని శ్రీనివాస్‌గా గుర్తించారు. శ్రీనివాస్‌పై దాడికి పాల్పడ్డ వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది. శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
బుధవారం
1 జనవరి 2025


# డెబ్మల్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉద్యమ కెరటం, ఉట్నూర్ :** ఆదివాసీల ఆరాధ్య దైవం డెబ్మల్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఉట్నూరు మండలంలోని నర్సపూర్-(జే) గ్రామంలోని డెబ్మల్ ఆలయంలో పుష్యమాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదివాసి గిరిజనులకు పుష్యమాసం అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు.డెబ్మల్ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఆలయ ప్రాంగణంలో షెడ్డు,సోలార్ లైట్లను, త్రాగునీటి కోసం బోర్ ఏర్పాటు చేస్తామన్నారు.గ్రామంలో రోడ్డు, డ్రైనేజీ సౌకర్యం కల్పించడానికి చర్యలు చేపడతామన్నారు.అటవి శాఖ అధికారులతో మాట్లాడి వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని, ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సపూర్ (జే) గ్రామ పటేల్ ఆత్రం కిషన్, ఆడగూడ గ్రామ పటేల్ అడ జంగు,మాజీ సర్పంచ్ కళావతి విశ్వనాథ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, టీపిసిసి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మొహమ్మద్ మోబిన్, దంతనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మొహమ్మద్ షరీఫ్,పంచాయతీ సెక్రటరీ కేతన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మథిన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగూడ గ్రామం రైతులకు అండగా ఉంటాం

## బీఆర్ఎస్ సిర్పూర్ మండల కన్వీనర్ అస్లాంబిన్ అబ్దుల్లా



**ఉద్యమ కెరటం, సిర్పూర్(టీ) :** కాగజ్‌నగర్ మండలం నందిగూడ గ్రామ రైతులకు అండగా ఉంటామని బీఆర్ఎస్ సిర్పూర్ మండల కన్వీనర్ అస్లాంబిన్ అబ్దుల్లా పేర్కొన్నారు. మంగళవారం తన నివాసంలో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ కాగజ్‌నగర్ మండలం నందిగూడ గ్రామంలో ఫారెస్ట్ అధికారులు గ్రామస్తులను భయపెట్టకుండా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. "పట్ట భూమిలో అధికారులు అడుగు పెట్టిన ఉపేక్షించమని స్పష్టం చేశారు. గ్రామస్తుల భద్రత, వారి హక్కుల రక్షణ కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి పోయి గ్రామస్తులకు పూర్తి సమాచారం ఇవ్వకుండా వ్యక్తిగత వివరాలు అడగటం సరికాదు అన్నారు. నందిగూడ గ్రామంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరికీ తమ హక్కుల గురించి అవగాహన కల్పించేందుకు, ఫారెస్ట్ అధికారుల చర్యలపై స్పష్టత ఇవ్వలి అని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారుల తీరు గ్రామస్తులకు అనుమానం కలిగించే విధంగా ఉందని అన్నారు. గ్రామస్థుల సమస్యలను పరిష్కరించడానికి, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని అస్లాం బిన్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ పట్టణ అధ్యక్షులు ఎలములే నందజీ, సీనియర్ నాయకులు షైక్ చంద్, యూత్ మండల అధ్యక్షులు అజ్మీరా రవి వెర్మా, పట్టణ సెక్రటరీ వైజ్ హుస్సేన్, మాఖ్దీర్ హుస్సేన్, తదితరులు పాల్గున్నారు.



# కేటీఆర్‌కు భూక్యా జాన్సన్ విషేస్

ఉద్యమ కెరటం, ఖానాపూర్: బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా జాన్సన్ నాయక్ ప్రకటన విడుదల చేశారు,ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు తెలంగాణ ఉద్యమకారులకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ పేరుపేరునా 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో ఎప్పటిలాగే వెంట ఉంటానని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సుఖంగా ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని అన్నారు.

# నూతన సంవత్సర వేడుకలపై నిఘా



**ఉద్యమ కెరటం, తాండూర్:** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరిధిలో డిసెంబర్ 31 మంగళవారం రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయడం జరుగుతుందని తాండూర్ ఎస్సై డి కిరణ్ కుమార్ తెలిపారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మండల వ్యాప్తంగా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని ఎస్సై ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేల రామగుండం కమిషనర్ ఆదేశానుసారం మంచిర్యాల డిసిపి, బెల్లంపల్లి ఏసిపి ,తాండూర్ సిఐ పర్యవేక్షణలో స్టేషన్ పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి




**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** లోక కళ్యాణర్థం గత ఏడు రోజులుగా ఆదిలాబాద్ పట్టణంలోని డైట్ కళాశాల మైదానంలో జరుగుతున్న శ్రీ కృష్ణ కాలచక్రం అతిరుద్రం విశ్వశాంతి మహా యాగాన్ని మంగళవారం తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు.యాగం నిర్వహిస్తున్న స్వామీజీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిని కలిసి వారి దివ్య ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం అక్కడ నిర్వహిస్తున్న యాగశాల,యజ్ఞశాల, గోశాల, కల్యాణ మండపాన్ని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏంతో మహిమన్వితమైన ఇంతటి గొప్ప యాగం ఆదిలాబాద్ లో జరగడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. ప్రతీ రోజు ఎన్నో పూజ కార్యక్రమాలు,దేవతల కల్యాణలు జరిపిస్తున్న స్వామి కృష్ణ చైత్యన్య స్వామి వారి సంకల్పం ఏంతో గొప్పదని అన్నారు. నిత్యం వేలాది భక్తులు పూజది కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, ఇంతటి విశిష్టమైన యాగం లో ప్రతీ ఒక్కరు పాల్గొని తరించాలని కోరారు.

# తాండూర్‌లో పౌర హక్కుల దినోత్సవం

**ఉద్యమ కెరటం, తాండూర్:** తాండూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా రెవిన్యూ అధికారుల, పోలీసు అధికారుల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం ను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలను సమావేశపరిచి హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ ఎస్టీలను ఇతరులు కులం పేరుతో దూషించరాదని కులం పేరుతో దూషించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని వారు హెచ్చరించారు. గ్రామంలోని ప్రజలందరూ కలిసిమెలిసి సోదర భావంతో జీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఆర్ ఐ సిహెచ్ అంజన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ స్వామి దాస్, తాండూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి డి దివాకర్,అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తాండూర్ జీపీ ఆకస్మిక తనిఖీ



**ఉద్యమ కెరటం, తాండూర్:** మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డీ వెంకటేశ్వర్ మంగళవారం తాండూర్ గ్రామపంచాయతీని ఆకస్మిక తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా గ్రామ పంచాయతీకి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపియ్యలని ఆదేశించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లను సర్వే వేగవంతం చేసి, త్వరగా పూర్తిచేయాలని, ఇంటి పన్నుల వసూలు 100% పూర్తి చేయాలనీ పంచాయతి కార్యదర్శికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారి/ఎంపీడీఓ పి. శ్రీనివాస్, మండల పంచాయతి అధికారి జి. అనిల్ కుమార్, తాండూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి డి. దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 8మంది పేకాటరాయుళ్ల అరెస్ట్



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండలంలోని చిన్న సిద్ధపూరు గ్రామ శివారులో సోమవారం రాత్రి పేక ఆడుతున్నట్లు పక్కా సమాచారం మేరకు సీఐ రమేష్ ఆధ్వర్యంలో బెజ్జూర్ ఎస్సై కొట్టే ప్రవీణ్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. పేక ఆడుతున్న ముగ్గురిని అదుపులో తీసుకొని విచారించగా, 8 మంది పేక ఆడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ సిద్దాపూర్ శివారులో పేక ఆడుతున్న ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 6400 నగదు రెండు మొబైల్ ఫోన్లను సీజ్ చేయడం జరిగిందన్నారు.

# సోషల్ మీడియా ప్రతినిధికి పరామర్శ



**ఉద్యమ కెరటం, ఉట్నూర్:** ప్రమాదవశాత్తు గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధి కామెరి రాజుని బీఆర్ఎస్ నాయకులు న్యాయవాది కొమ్ము విజయ్ పరామర్శించారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారితో పాటు మస్త్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ సిడాం సోనేరావు, బీఆర్ఎస్వీ నాయకుడు కలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాలి మహా సంఘం సమావేశాన్ని జయప్రదం చేయండి

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** అఖిల భారతీయ మాలి మహా సంఘం సమావేశాన్ని జనవరి ఒకటి జిల్లా కేంద్రంలోని పూలే గెస్ట్ హౌస్ లో ఉదయం 11 గంటలకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సంఘం సభ్యుల సకాలంలో హాజరు కావాలని కోరారు. సంఘం భవిష్యత్తు కార్య చరణ పై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# రైతు వేదికలో ఖాళీ సంచుల చోరీ

**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండలంలోని ఊట్ సారంగపల్లి క్లస్టర్ లో ఐకెపి ద్వారా కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. ఇందిరా క్రాంతి పథకం సామాజిక కార్యకర్త బొద్దున విజయ్ తెలిపిన వివరాల ప్రకారం.. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాలతో పాటు 507 కాళీ బస్తాలు ఉండగా అందులో నుండి 127 బస్తాలను దుండగులు దొంగలించినట్లు తెలిపారు. వెంటనే రైతు వేదిక తాళాలు పగలగొట్టి కాళీ బస్తాలను దొంగలించిన విషయాన్ని ఉన్నత అధికారులకు తెలియజెప్పడం జరిగిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో వ్యవసాయ విస్తీర్ణక్షేత్ర అధికారిని ఆర్. మీనా తో కలిసి బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. వీరితో సీసీ తిరుపతి ఉన్నారు.





# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట

- మాదకద్రవ్యాలు, గంజాయి, అరికట్టే దిశగా జిల్లా పోలీసుల పనితనం.
- హత్యలు, నేరాలు, కేసుల తగ్గుముఖం
- వార్షిక నేర నివేదిక సమావేశంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** 2024 సంవత్సరంలో అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా అడ్డుకట్ట వేసినట్లు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు.మంగళవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వార్షిక నేర నివేదిక పాత్రికా సమావేశంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అడ్డుకట్ట వేయడంలో జిల్లా పోలీసులు యంత్రాంగం సఫలీకృతమైనట్లు తెలిపారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసులు,నేరాలు, హత్యలు తగ్గుముఖం పట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా మాదకద్రవ్యాలను, గంజాయిని అదుపు చేయడంలో జిల్లా పోలీసులు ముందుంటు ఘనీయంగా ప్రగతిని సాధించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్ల ద్వారా బాధింపబడిన బాధితులు పోగొట్టుకున్న డబ్బును తిరిగి అందించడంలో సైబర్ విభాగం కీలక పాత్రను పోషించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పటికీ రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి సంఖ్య తగ్గుముఖం పట్టణంలో జిల్లా పోలీసుల పనితీరు కనబడుతుందన్నారు. జిల్లాను ప్రశాంతంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించడం జరిగిందని తెలిపారు. గడిచిన పార్లమెంటు ఎలక్షన్లలో ఎలాంటి చిన్న అవాంఛనీయ సంఘటన కూడా చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో వరదలు విపత్కాల సమయాలలో సత్వర సహాయం కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం తో డిడిఆర్ఎఫ్ బృందాన్ని స్థాపించి వారికి హైదరాబాద్ నందు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలచే శిక్షణను అందించి నిష్ణాతులుగా తీర్చిదిద్దడం జరిగిందని ఎలాంటి వరదల సమయంలో ఆపత్కాల సమయంలో విపత్తుల సమయంలో సత్వర ఆస్తి ప్రాణ నష్టం కాకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బీ సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, సిఐలు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నంది కూడా ప్రజలకు అండగా బీఆర్ఎస్

**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ :** మండలంలోని నందిగుడ గ్రామస్తులకు భారత రాష్ట్ర సమితి అండగా ఉందని నియోజకవర్గ మహిళా కన్వీనర్ లలిత అన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం మంగళవారం రాత్రి నంది కూడా గ్రామాన్ని సందర్శించినట్లు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నందిగూడ రైతులను అటవీ అధికారులు టైగర్ కారిడార్ పేరుతో భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. అటవీ అధికారులు గ్రామాన్ని ఖాళీ చేయిస్తారని వార్తలు రావడంతో తరతరాలుగా స్థిర నివాసము ఉంటూ వ్యవసాయం చేసుకుంటున్న గ్రామస్తులు రోడ్డు మీద పడే పరిస్థితి వస్తుందని భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై గ్రామస్తులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వద్దకు రావడంతో తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడినారన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదన్నారు. భూములను, ఊరిని ఎవరు లాక్కోరని అలాంటి విషయాలు జరిగేది ఉంటే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వమంతా మీకు అండగా అండగా ఉండి మీ గ్రామానికి వచ్చి నిలబడుతుందని గ్రామస్తులకు ఆర్ఎస్పి భరోసా ఇవ్వడమే కాకుండా తమను గ్రామాన్ని సందర్శించవలసిందిగా ఆదేశించినట్లు తెలిపారు. గ్రామాన్ని సందర్శించిన అనంతరం రైతులకు ఎలాంటి అన్యాయం జరిగిన ఊరుకునేది లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం అంతా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ యూత్ వైస్ ప్రెసిడెంట్ సల్మాన్ సిర్పూర్ మండల యూత్ ట్రెజరర్ సోఫీ నాయకులు పిప్రే రావుజి గ్రామస్తులు ఉన్నారు.

## ఆ పార్టీలో ఆదివాసులను వంచించాయి

**కాంగ్రెస్‌బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్**

**కాంగ్రెస్‌లో గ్రామ పెద్దల చేరిక**



**ఉద్యమ కెరటం, బోథ్:** ఆదివాసులను బీజేపీ, బీఆర్ఎస్‌పార్టీలు వంచించాయని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ పేర్కొన్నారు. మంగళవారం బోథ్ మండలంలోని పలు ఆదివాసి గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆడే గజేందర్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆదివాసి గ్రామాలకు బీజేపీ, బీఆర్ఎస్ ఏమీ చేయలేదన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పిప్పలదారి నుండి సుభాష్ బృందం, కొత్తపల్లి, రేండ్లపల్లి గ్రామస్తులు, కేశవ గూడ, జైతు గుడా, పటేన్లు తదితరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు . ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపిటిసి కురుమ మహేందర్, సీనియర్ నాయకులు శంషుద్దీన్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బజార్హత్నూర్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కానిందే దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## విధుల పట్ల అంకితభావంతో మేలగాలి

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** విధుల పట్ల అంకిత భావంతో మెలగాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు ఇటీవల జరిగిన టీజీపిఎస్సి పరీక్ష రాసి జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికైన 18 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి, మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, కలెక్టరేట్ పరిపాలనాధికారి బి.రాంరెడ్డి, సిబ్బంది శ్రీధర్, సౌజన్య, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.





# ఆదివాసీ గిరిజనుల సమస్యల పరిష్కారంలో రాయిసెంటర్ కీలకమైనది

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఉద్యమ కెరటం, ఉట్నూర్ :** మంగళవారం ఉట్నూర్ మండలంలోని కేబి కాంప్లెక్స్ పీఎంఆర్సి భవనంలో జరిగిన గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్ 38వ వార్షికోత్సవ మహోత్సవంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్లే ఆదివాసీలకు న్యాయస్థానాలని, ప్రతి సమస్యకు పరిష్కారం అక్కడే లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసమే ఆనాడు ఆదివాసీ పెద్దలు గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్ వ్యవస్థను నిర్మాణం చేసుకొని,సమస్యల పరిష్కారం కోసం రాయిసెంటర్ సార్మేడిలు పాటు పడుతున్నారన్నారు. ఆదివాసీల సమస్యల పరిష్కారంలో రాయి సెంటర్ల పాత్ర చాలా కీలకమని తెలిపారు. ఆదివాసి సమాజంలో ఇంత పెద్ద సమస్య వచ్చినా రాయి సెంటర్ వ్యవస్థలోనే పరిష్కరించబడుతుందని తెలిపారు. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను నేటికీ కాపాడుతుంది గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్లేనని పేర్కొన్నారు. అన్ని ఆదివాసీ సంఘాలు రాయిసెంటర్ల అధీనంలోలోనే నడవాలని సూచించారు. రాయి సెంటర్ వ్యవస్థ స్వయం ప్రతిపత్తి కలిగి ఉంటుందని,ప్రతి ఒక్కరూ రాయిసెంటర్ వ్యవస్థ చూపిన మార్గాన్నే అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సార్మేడీలు,గ్రామ పటేల్లు,దేవారిలు, వివిధ ఆదివాసీ, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈఈ నిరంజన్ సేవలు మరువలేనివి

**ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా**



ఉద్యమ కెరటం, ఉట్నూర్ : ఉట్నూర్ఐటీడీఏ ట్రైబల్‌వెల్ఫేర్‌ఈఈగా విధులు నిర్వహించిన వీ నిరంజన్‌సేవలు అద్భుతమని ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా పేర్కొన్నారు. మంగళవారం ఉట్నూర్ఐటీడీఏ మీటింగ్‌హాల్‌లో నిరంజన్ పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడారు. నిరంజన్ డిప్యూటీ ఈఈగా ఆసిఫాబాద్‌లో సేవలందిచారని, ఈఈ గా రెండు నేనలు సేవలు అందించారని కొనియాడారు. పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలని తెలిపారు. విశ్రాంత ఈఈ రాథోడ్ భీంరావ్ మాట్లాడుతూ పనిచేసిన ప్రతిచోట వివాదరహితుడిగా ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిహెచ్వో సందీప్ కుమార్, క్యూసి, విజిలెన్స్ టీడబ్ల్యూ ఈఈ రాములు, పిఎ టు ఎస్ఈ శ్రీనివాస్ రాజు, ఎపివో పివిటీజి డా. మేశ్రం మనోహర్, ఐటీడిఎ ఎవో రఘు, ఆర్సివో, కాంట్రాక్టర్లు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## హైమన్ డార్ఫ్ దంపతుల వర్ధంతిని విజయవంతం చేయండి : సుగుణ

**ఉద్యమ కెరటం,ఉట్నూర్:** కుమ్రంభీం జిల్లా జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో వచ్చేనెల 11వ తేదీన జరిగే హైమన్ డార్ఫ్ – బెట్టి ఎలిజీబెత్ వర్ధంతి సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ పిలుపునిచ్చారు. ఉట్నూర్ లోని తన నివాసంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ తో కలసి సభకు సంబంధించిన కర పత్రాలను ఆత్రం సుగుణ విడుదల చేశారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ ఆదివాసీల జీవన స్థితిగతులను అధ్యయనం చేయడానికి తమ జీవితాన్ని ధారపోసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానీయులు హైమన్ డార్ఫ్,బెట్టి ఎలిజీబెత్ అని కొనియాడారు. 1940వ దశకంలో ఆదివాసీల సంస్కృతీ సంప్రదాయాలపై అధ్యయనం చేసి వారి స్థితిగతులను ప్రపంచానికి తెలియజేశారని,మార్లవాయిలో నివసించిన ఆయన చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్కు ఆదివాసీల సమస్యలు వివరించి వారికోసం కొన్ని ప్రత్యేక హక్కులు కల్పించేలా కృషి చేశారని సుగుణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్లవాయి మాజీ సర్పంచ్ కనక ప్రతిభ, రాయి సెంటర్ సార్ మేడి జుగ్నాక దేవ్ రావ్, డార్ఫ్ యూత్ అధ్యక్షులు మధురాజ్, నాయకులు గణపత్, గంగారాం, ప్రకాష్, దౌలత్ రావ్, భుజంగ్ రావ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండలంలోని ఇప్పలగూడ గ్రామంలో మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మెస్రం సాయికుమార్, ఆత్రం షణ్ముఖ, నైతం అజయ్ అనే ముగ్గురు స్నేహితులు బైక్(టీఎస్20సీ3895)పై మోగవెల్లి నుండి సోమినికి వస్తున్న క్రమంలో ఇప్పలగూడెం గ్రామ సమీపంలో అదుపుతప్పి పంట చేనులో దూసుకెళ్లారు. దీనితో సాయికుమార్ సంఘటన స్థలంలోని మృతి చెందగా, షణ్ముఖ, అజయ్ కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వైద్య చికిత్సల నిమిత్తం 108లో ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ప్రవీణ్ సంఘటన స్థలానికి చేరుకొని విచారిస్తున్నట్లు తెలిపారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
బుధవారం
1 జనవరి 2025




- సిడ్నీలో చివరి టెస్టే కానుందా?
- జాతీయ మీడియా అనేక కథనాలు

# రిటైర్మెంట్ దిశగా రోహిత్ అడుగులు

టెస్టుల్లో ఘోరంగా విఫలమవుతున్న టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ దిశగా అడుగులు వేస్తున్నాడు. జనవరి 3 నుంచి ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరగనున్న చివరి టెస్టే రోహిత్ కెరీర్‌లో చివరి టెస్టు కానుందని తెలుస్తోంది. ఈ మేరకు రోహిత్ నిర్ణయం తీసుకున్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. రోహిత్‌తో పాటు కోహ్లీ కూడా టెస్టుల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాలనే ఒత్తిడి పెరుగుతోంది. గత కొన్నాళ్ళుగా టెస్టుల్లో పేలవమైన ఫామ్‌తో సతమతమౌతున్న టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో తీవ్రంగా నిరాశపర్చిన రోహిత్ శర్మ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లోనూ పేలవ ప్రదర్శన చేస్తున్నాడు. బ్యాటర్‌గా, కెప్టెన్‌గా విఫలమవుతున్న రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాలనే డిమాండ్లు వస్తున్నాయి. ఈ మేరకు మెల్‌బోర్న్ టెస్టు ముగిసిన తర్వాత రోహిత్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సిడ్నీ వేదికగా ఆసీస్‌తో జరిగే ఐదో టెస్టు తర్వాత టెస్టు కెరీర్‌కు గుడ్ బై చెప్పాలని రోహిత్ డిసైడ్ అయినట్లు సమాచారం. ఈ మేరకు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న బీసీసీఐ పెద్దలు, సెలక్టర్లు రోహిత్‌తో మాట్లాడారని కానీ, రోహిత్ తన మనసు మార్చుకునే అవకాశం లేదని సమాచారం. ఒకవేళ అదృష్టం కలిసొచ్చి టీమ్‌ఇండియా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరితే ఆ మ్యాచ్ వరకు నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాలని సెలక్టర్లు రోహిత్‌ను ఒప్పించే అవకాశం ఉంది. భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించకపోతే సిడ్నీలో కంగారులతో జరిగే ఐదో టెస్టు రోహిత్‌కు కెరీర్‌లో చివరి టెస్టు కానుంది. సీనియర్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ జట్టు కోసం పరుగులు సాధించలేకపోతున్నారని సునీల్ గావస్కర్ వంటి మాజీ క్రికెటర్లు ఇప్పటికే విమర్శలు గుప్పిస్తున్నారు. కెప్టెన్సీలో సైతం రోహిత్ తీసుకున్న నిర్ణయాలు జట్టుకు ప్రతికూలంగా మారుతున్నాయి. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలిటెస్టులో బుమ్రా నేతృత్వంలో విజయం సాధించిన టీమ్?ఇండియా, రోహిత్ నాయకత్వ బాధ్యతలు చేపట్టగానే తిరోగమనంలో పయనిస్తోంది. సిరీస్‌లో 1-2తో వెనకబడింది. ఆస్ట్రేలియాతో ఆడిన మూడు టెస్టుల్లో 6 ఇన్నింగ్స్‌లు ఆడిన రోహిత్ శర్మ కేవలం 31 పరుగులే చేశాడు. అదే సమయంలో బుమ్రా ఈ సిరీస్‌లో 30 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉండటం గమనార్హం. మెల్‌బోర్న్ టెస్టులో ఓడి టీమ్‌ఇండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో భారత్ ఫైనల్‌కు చేరాలంటే ఎంతో అదృష్టం కలిసి రావాలి. టీమ్‌ఇండియా ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో ఉండాలంటే ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరిగే చివరి టెస్టులో తప్పక గెలవాలి. ఓడినా లేదా డ్రా చేసుకున్నా భారత్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది. సిడ్నీ టెస్టులో గెలిచినా భారత్ ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాలి. జనవరి ఆఖరిలో ఆస్ట్రేలియా, శ్రీలంక మధ్య రెండు టెస్టుల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌ను శ్రీలంక 2-0తో కైవసం చేసుకుంటేనే భారత్ ఫైనల్‌కు చేరుతుంది.ఒక వేళ భారత్, ఆసీస్ మధ్య చివరి టెస్టు డ్రాగా ముగిసి శ్రీలంక 2-0తో కంగారులపై గెలిస్తే లంకేయులు తుది పోరుకు అర్హత సాధిస్తారు. భారత్‌తో ఒక టెస్టు, శ్రీలంకతో రెండు టెస్టులు ఆడాల్సి ఉన్న ఆస్ట్రేలియా ఈ మూడింటిలో ఒక్కటి గెలిచినా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకుంటుంది.ఇప్పటికే దక్షిణాఫ్రియా జట్టు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకుంది. జనవరి 3 నుంచి ఆసీస్, భారత్ మధ్య ఐదో టెస్టు ప్రారంభం కానుంది.



## ఇంగ్లాండ్‌తో వన్డేలు, టీ20లు..

### బుమ్రాకు విశ్రాంతి!

టీమ్‌ఇండియా ప్రస్తుతం బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ కోసం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. జనవరి 3 నుంచి సిడ్నీలో ఐదో (చివరి) టెస్టు ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్ కాగానే టీమ్‌ఇండియా స్వదేశానికి పయనం కానుంది. ఈ క్రమంలోనే కొత్త ఏడాదిలో ఇంగ్లాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. భారత్‌తో ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. ఈ రెండు సిరీస్‌ల్లో టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చే అవకాశముంది. ఇంగ్లాండ్ వన్డే సిరీస్ ముగిసిన వారానికే కీలకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మొదలవనుంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే బుమ్రాకు రెస్ట్ ఇవ్వనున్నారని సమాచారం. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు విశ్రాంతి ఇవ్వాలా? వద్దా అనే విషయంపై సెలక్షన్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు లయను అందుకోవడానికి వన్డే సిరీస్‌లో ఆడాలని రోహిత్, కోహ్లీ ఆసక్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మధ్య బుమ్రాపై పనిభారం ఎక్కువవుతోంది. మెల్‌బోర్న్ టెస్టులో ఏకంగా 53.2 ఓవర్లు బౌలింగ్ చేశాడు. జనవరి 3 నుంచి ఆసీస్, భారత్ మధ్య సిడ్నీలో ఐదో ప్రారంభంకానుంది. ఈ టెస్టులో ఆడితే బుమ్రా నాలుగు నెలల వ్యవధిలో 10 టెస్టులు పూర్తి చేసుకుంటాడు. ఈ ఆసీస్ పర్యటనలో ఇప్పటివరకు 141.2 ఓవర్లు బౌలింగ్ చేసి 30 వికెట్లు పడగొట్టాడు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకోని ఇంగ్లాండ్ పరిమిత ఓవర్ల సిరీస్‌లలో బుమ్రాకు రెస్ట్ ఇవ్వాలని టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ యోచిస్తోంది.

**భారత్, ఇంగ్లాండ్ ఐదు టీ20ల సిరీస్ షెడ్యూల్**

జనవరి 22 – తొలి టీ20 (కోల్‌కతా)
జనవరి 25 – రెండో టీ20 చెన్నైలో
జనవరి 28 – మూడో టీ20 (రాజ్‌కోట్)
జనవరి 31 – నాలుగో టీ20 (పుణె)
ఫిబ్రవరి 2 – ఐదో టీ20 (ముంబయి)
వన్డే సిరీస్ షెడ్యూల్
ఫిబ్రవరి 6 – తొలి వన్డే (నాగ్‌పూర్)
ఫిబ్రవరి 9 – రెండో వన్డే (కటక్)
ఫిబ్రవరి 12 – మూడో వన్డే (అహ్మదాబాద్)

## రెండో టీ20లో శ్రీలంకపై న్యూజిలాండ్ విజయం



శ్రీలంకతో జరుగుతున్న మూడు టీ20ల సిరీస్‌లో న్యూజిలాండ్ 2-0తో సిరీస్ ను కైవసం చేసుకుంది. సోమవారం జరిగిన రెండో టీ20 మ్యాచ్ లో శ్రీలకంపై న్యూజిలాండ్ 45 పరుగుల తేడాతో విజయం సాధించింది. బే ఓవల్ లో టాస్ గెలిచిన శ్రీలంక బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్ దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 186 పరుగులు చేసింది. కివీస్ బ్యాటర్లలో మార్క్ చాప్‌మన్ 29 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్ లతో 42 పరుగులు చేశాడు. ఓపెనర్ రాబిన్ సన్ 34 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్ లతో 41 పరుగులు చేశాడు. చివరల్లో వికెట్ కీపర్ మిచెల్ హెూ ధాటిగా ఆడాడు. 19 బంతుల్లో 41 పరుగులు చేసిన నాటౌట్ గా నిలిచాడు. 4 ఫోర్లు 2 సిక్స్ లో కొట్టాడు. ఫిలిప్స్ 23 పరుగులు చేయగా.. మిచెల్ 18 పరుగులు చేశాడు. లంక బౌలర్లలో హసరంగ 2 వికెట్లు పడగొట్టగా.. తుషర, పతిరన ఒక్కో వికెట్ తీశారు. 187 పరుగులు విజయలక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 19.1 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌట్ అయింది. మొదటగా లంక బ్యాటర్లు ధాటిగా ఆడారు. ఆ తర్వాత క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో ఓటమి పాలయ్యారు. కుశాల్ పెరారే 35 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్ లతో 48 పరుగులు చేశాడు. నిస్సాంక 28 బంతుల్లో 3 ఫోర్లు 2 సిక్స్ లతో 37 పరుగులు చేశాడు. అసలంక 27 పరుగులు చేయగా.. మిగతా వారంతా తక్కువ పరుగులకే ఔట్ అయ్యారు. కివీస్ బౌలర్లలో జాకాబ్ డుప్పీ 4 వికెట్లు తీయగా.. మ్యాట్ హెన్రీ, మిచెల్ సాంట్నర్ రెండేసి వికెట్లు పడగొట్టారు. బ్రాస్ వెల్, ఫ్లాక్స్ ఒక్కో వికెట్ తీశారు. మూడో టీ20 జనవరి 2న జరగనుంది. మొదటి టీ20లో కూడా శ్రీలంక ఓడిపోయింది. మొదటి బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 8 వికెట్లకు 172 పరుగులు చేసింది. డారిల్ మిచెల్ 62, బ్రాస్ వెల్ 59 పరుగులు చేశారు. శ్రీలంక 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 164 పరుగులే చేసింది. నిస్సాంక 90 పరుగులు చేశాడు. అయినా జట్టును గెలిపించలేకపోయాడు.

## హ్యాట్రిక్ సెంచరీలతో చెలరేగిన మయాంక్ అగర్వాల్



విజయ్ హజారే టోర్నీలో కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ జోరు కొనసాగుతోంది. పంజాబ్, అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో సెంచరీలు సాధించిన మయాంక్ ఇప్పుడు మూడో సెంచరీని నమోదు చేశాడు. హైదరాబాద్‌తో అహ్మదాబాద్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కర్ణాటక ఓపెనర్‌గా మైదానంలోకి వచ్చిన మయాంక్ అగర్వాల్ అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. ఆరంభం నుంచే తన భీకర బ్యాటింగ్‌తో దృష్టిని ఆకర్షించిన వెటరన్ ఆటగాడు 112 బంతుల్లో 2 సిక్సర్లు, 15 ఫోర్లతో 124 పరుగులు చేశాడు. దీంతో ప్రస్తుత విజయ్ హజారే టోర్నీలో వరుసగా మూడు సెంచరీలు బాదిన హీరో అయ్యాడు. అంతకుముందు పంజాబ్‌పై 127 బంతుల్లో 139 పరుగులు చేశాడు. అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 45 బంతుల్లో అజేయంగా 100 పరుగులు చేశాడు. ఇప్పుడు మూరంకి కూడా హైదరాబాద్ పై టోటల్ కలెక్ట్ చేసింది.



## ట్రావిస్ హెడ్.. పంత్‌ని ఒక్కడినే కాదు..

### భారతీయులందరిని అవమానించాడు'

ఆస్ట్రేలియాతో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో టీమ్‌ఇండియా 184 పరుగుల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే. 340 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 155 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్ వికెట్‌తో మ్యాచ్ మలుపు తిరిగింది. యశస్వి జైస్వాల్, పంత్ జోడీని ట్రావిస్ హెడ్ విడగొట్టాడు. పంత్ వికెట్ తీసిన ఆనందంలో హెడ్ చేసుకున్న సంబరాలు ఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. హెడ్ తన చేతి వేలిని మరో చేతిలో పెట్టి తిప్పుతూ సంబరాలు చేసుకున్నాడు. దీనిపై టీమ్‌ఇండియా ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా భారత మాజీ క్రికెటర్ నవ్‌జ్యోత్ సింగ్ సిద్ధూ కూడా హెడ్‌పై ఫైర్ అయ్యాడు. పంత్‌ను ఒక్కడినే కాదు.. 150 కోట్ల భారతీయులను అవమానించాడని, అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నాడు. 'మెల్‌బోర్న్ టెస్టు సమయంలో ట్రావిస్ హెడ్ ప్రవర్తించిన తీరు అసహ్యకరంగా ఉంది. జెంటిల్మెన్ గేమ్‌లో ఇలాంటి ప్రవర్తన అస్సలు మంచిది కాదు. క్రికెట్ మ్యాచ్‌ని పిల్లలు, మహిళలు, యువత, పెద్ద వయసు వారు ఆసక్తిగా చూస్తారు. అలాంటి సమయంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సింది పోయి ఇంత నీచంగా వ్యవహరించడం తగదు. అతను ఒక వ్యక్తిని (పంత్) మాత్రమే కాదు.. 150 కోట్ల మంది భారతీయులను అవమానించాడు. హెడ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి. అలా చేస్తేనే భవిష్యత్‌లో ఇలాంటి చేయడానికి మరెవ్వరూ సాహసించరు' అని సిద్ధూ ట్విటర్ (ఎక్స్)లో రాసుకొచ్చాడు. భారత్ రెండో ఇన్నింగ్స్ సమయంలో ఫీల్డింగ్ చేస్తుండగా క్యాచ్ కోసం ప్రయత్నించిన సమయంలో హెడ్ చేతి వేలికి గాయమైంది. దీంతో వేలిని ఐస్ గ్లాస్‌లో పెట్టి నొప్పి నుంచి ఉపశమనం పొందాడు. ఇందుకు సంబంధించిన ఫొటోను ఇన్‌స్టా స్టోరీలో పెట్టాడు. మ్యాచ్ అనంతరం ఈ అంశంపై ఆసీస్ కెప్టెన్ కమిన్స్ కూడా వివరణ ఇచ్చాడు. 'నాథన్ లైయన్ బౌలింగ్‌లో హెడ్ క్యాచ్ పట్టడానికి ట్రై చేశాడు. అప్పుడు అతని వేలికి గాయమైంది. దీంతో వెంటనే ఫ్రిజ్ దగ్గరికి వెళ్లి ఐస్ గ్లాస్‌లో వేలు పట్టాడు. అందుకే అలా సంబరాలు చేసుకున్నాడు. అదో జోక్. అంతే తప్ప అందులో మరే ఉద్దేశం లేదు' అని కమిన్స్ వివరించాడు.

# విమర్శలు ఎదుర్కొంటున్న ప్రముఖ ఆటగాళ్లు

## కలిసిరాని 2024




2024 చాలా మంది స్టార్ క్రికెటర్లకు వారి ప్రదర్శన పరంగా విమర్శలు ఎదుర్కొంటున్నారు. వీరిలో భారత దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతోపాటు ఇతర ప్రసిద్ధ ఆటగాళ్లు ఉన్నారు. ఈ ఆటగాళ్ళు 2024లో వారి ప్రదర్శనతో అభిమానులను నిరాశపరచడమే కాకుండా, అవసరమైనప్పుడు తమ జట్టుకు సహాయం చేయలేక చేతులెత్తేశారు. ఈ క్రికెటర్లు 2025లో బలమైన పునరాగమనం చేస్తారని ఆశిద్దాం. భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీకి ఈ ఏడాది పీడకలలా మారింది. అతను మొత్తం మూడు ఫార్మాట్లలో 32 ఇన్నింగ్స్‌లలో 655 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 21.83గా ఉంది. ఈ సమయంలో అతను ఒక సెంచరీ, రెండు అర్ధసెంచరీలు మాత్రమే చేశాడు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ పరిస్థితి కూడా అలాగే ఉంది. రోహిత్ శర్మ ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో కలిపి 28 మ్యాచ్‌లు ఆడి మొత్తం 1154 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి కేవలం రెండు సెంచరీలు మాత్రమే వచ్చాయి. అతను ఖచ్చితంగా ఈ సంవత్సరం భారతదేశాన్ని టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలబెట్టాడు. అయితే, రోహిత్ తన బ్యాటింగ్‌లో మాత్రం కష్టపడుతున్నాడు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ పరిస్థితి కూడా అలాగే ఉంది. రోహిత్ శర్మ ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో కలిపి 28 మ్యాచ్‌లు ఆడి మొత్తం 1154 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి కేవలం రెండు సెంచరీలు మాత్రమే వచ్చాయి. అతను ఖచ్చితంగా ఈ సంవత్సరం భారతదేశాన్ని టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలబెట్టాడు. అయితే, రోహిత్ తన బ్యాటింగ్‌లో మాత్రం కష్టపడుతున్నాడు. బంగ్లాదేశ్ ఆటగాడు నజ్ముల్ హెుస్సేన్ శాంటో 2024లో అన్ని ఫార్మాట్లలో 25 సగటుతో 961 పరుగులు చేశాడు. కాగా, అతను 34 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టులో ఎనిమిది మ్యాచ్‌ల్లో కేవలం 317 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 21 మాత్రమే. అంతే కాకుండా తన కెప్టెన్సీలో కూడా అద్భుతాలు చేయలేకపోయాడు. మిస్టరీ స్పిన్నర్‌గా పేరొందిన పాకిస్థాన్ ఆటగాడు అబ్రార్ అహ్మద్ అన్ని ఫార్మాట్లలో కలిపి 20 వికెట్లు మాత్రమే తీశాడు. కాగా, అతను 13 మ్యాచ్‌లు ఆడాడు. టీ20లో అతని ఆటతీరు బాగానే ఉంది. కానీ, టెస్టుల్లో అతను రాణించలేకపోయాడు. ఆ తర్వాత అతను టెస్టు జట్టు నుంచి కూడా నిష్క్రమించే మార్గం వెతకాల్సి వచ్చింది. ఈ జాబితాలో దక్షిణాఫ్రికా స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ క్వింటన్ డి కాక్, యువ ఫాస్ట్ బౌలర్ గెరాల్డ్ కోయెట్జీ కూడా ఉన్నారు. 2024లో టి-20 ఇంటర్నేషనల్‌లో డి కాక్ ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. 12 మ్యాచ్‌ల్లో 307 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 25.58. దక్షిణాఫ్రికా యువ బౌలర్ గెరాల్డ్ కోయెట్జీ తన ప్రదర్శనలో నిలకడను ప్రదర్శించడంలో విఫలమయ్యాడు. 2024లో అన్ని ఫార్మాట్లలో 7 మ్యాచ్‌ల్లో 10 వికెట్లు మాత్రమే తీశాడు.






# ఈ డ్రగ్ అవసరమా డార్లింగ్

## మనల్ని ప్రేమించే వాళ్లు ఉన్నప్పుడు.. డ్రగ్స్ ఎందుకు..?

### వీడియో రిలీజ్ చేసిన ప్రభాస్

న్యూ ఇయర్ వేళ సినీ నటుడు ప్రభాస్ ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరపున డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. అందులో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు. లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు ఉన్నాయని.. జీవితంలో కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉందని ప్రభాస్ తెలిపారు. మనల్ని ప్రేమించే, మన కోసం బతికేవాళ్లు ఉన్నప్పుడు.. జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్ అని ప్రశ్నించారు. మాదక ద్రవ్యాలకు నో చెప్పాలని పిలుపునిచ్చారు. మీకు తెలిసిన వాళ్లు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలు అయితే టోల్‌ఫ్రీ నంబర్ 8712671111కు కాల్ చేయాలని సూచించారు. డ్రగ్స్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధితులు కోలుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.



# తన వల్లే ఈ అవకాశం వచ్చింది

## సమంతకు థ్యాంక్స్ చెప్పిన కీర్తిసురేష్

మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ . తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో 'బేబీ జాన్' చిత్రంలో అవకాశం గురించి మహానటి తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. స్టార్ నటి సమంత కారణంగానే తనకు 'బేబీ జాన్' చిత్రంలో నటించే గొప్ప అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ మేరకు సామ్‌కు థ్యాంక్స్ చెప్పింది. 'బేబీ జాన్' చిత్రం 'తెరి' సినిమాకు రీమేక్‌గా రూపొందించిన విషయం తెలిసిందే. దీని తమిళ వెర్షన్‌లో హీరోయిన్‌గా సామ్ నటించింది. ఈ చిత్రం హిందీ రీమేక్ చేయాలని భావించిన చిత్ర బృందం సమంతను సంప్రదించగా.. సామ్ తన పేరును సూచించిందని కీర్తి సురేశ్ తాజాగా వెల్లడించింది. తమిళంలో సమంత పోషించిన పాత్రను హిందీలో తాను చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది. ఈ సినిమాతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి అని పేర్కొంది. ఈ సినిమా కోసం సమంత తన పేరు చెప్పగానే తాను భయపడ్డానని అయితే సమంత తనకు ఎంతో మద్దతు ఇచ్చిందని పేర్కొంది. సమంత ఇచ్చిన ధైర్యంతోనే సినిమాను పూర్తి చేశానని చెప్పుకొచ్చింది. ఈ విషయంలో సమంతకు కీర్తి సురేశ్ కృతజతలు తెలిపింది.

# గత సినిమాలు మైమరించేలా త్రివిక్రమ్, అల్లుఅర్జున్ సినిమా : నాగఅశ్విన్



వివాదాల సంగతెలావున్నా.. కెరీర్ పరంగా మాత్రం గుర్తుండిపోయే విజయాన్ని అందుకున్నారు అల్లు అర్జున్. ఆయన సృష్టించబోయే రికార్డే ప్రస్తుత మూవీ మేకర్లందరి టార్గెట్ అయ్యేలా ఉంది. ఏదేమైనా 'పుష్ప 2'తో దేశం మొత్తం తనవైపు చూసేలా చేశారు బన్నీ. ఆయన చేయ-ంబోయే సినిమాపై కూడా అంచనాలు ఇప్పుడు భారీ స్థాయిలో ఉంటాయి. త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో తన తాజా ప్రాజెక్ట్‌ని ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు బన్నీ. కాగా, ఈ సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది? రిలీజ్ ఎప్పుడు? ఇవి ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నలు. వీటికి ఆ చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఇటీవలే సమాధానమిచ్చారు. త్వరలోనే బన్నీ, త్రివిక్రమ్ కూర్చుని పాత్ర గెటప్, సినిమా సెటప్ విషయాలు చర్చిస్తారు. 2025 మధ్యలో ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ చేస్తాం. 2026 చివర్లో రిలీజ్ చేస్తాం. మారిన బన్నీ ఇమేజ్ దృష్ట్యా.. పానిండియా స్థాయిలో సినిమా ఉంటుంది. బన్నీ, త్రివిక్రమ్ కలయికలో వచ్చిన గత చిత్రాలను మరిపించేలా అద్భుతమైన కథతో ఈ సినిమాను నిర్మించనున్నాం అని తెలిపారు.



# బాలయ్యబాబుతో రాంచరణ్ సందడి



నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'. ఇప్పటికే మూడు సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో ఇప్పటికే పలువురు స్టార్స్ సందడి చేశారు. తాజాగా ఈ షోలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సందడి చేసేందుకు రెడీ అయ్యారు. ఇందులో భాగంగా షో షూటింగ్‌లో రామ్ చరణ్ పాల్గొన్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం. డాకు మహారాజ్, గేమ్ ఛేంజర్‌తో ఇండస్ట్రీకి గ్రాండ్ సక్సెస్ ఇవ్వబోతున్నాం' అంటూ బాలకృష్ణ తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి, వెంకటేశ్ తదితరులు వచ్చి సందడి చేసిన విషయం తెలిసిందే. దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సురేశ్ బాబు వంటి వారు కూడా పాల్గొని వారి సినిమా ప్రమోషన్ చేశారు. ఇప్పుడు చరణ్ సందడి చేయబోతున్నారు. ఇది తెలుసుకున్న మెగా అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే.



# ఆ ట్రెండ్‌ను అంగీకరించాల్సిందే..? : మోహన్‌లాల్

సీనియర్ హీరోలు తమ చిత్రాల్లో యువ నాయికలతో జోడీ కట్టడం, తెరపై వారితో రొమాన్స్ పండించడం భారతీయ చిత్రసీమలో సాధారణమే. అయితే ఈ ధోరణి పట్ల అసంతృప్తి వ్యక్తం చేసేవాళ్లు చాలా మంది కనిపిస్తారు. అరవై, డబ్బు ఏళ్లు దాటిన హీరోలు కూడా అప్పుడే ఇండస్ట్రీలోకి వచ్చిన యువ కథానాయికలతో ఆడిపాడటం ఏంటనే విమర్శలు కూడా వస్తుంటాయి. తాజాగా వీటిపై మలయాళ అగ్ర హీరో మోహన్‌లాల్ స్పందించారు. చక్కటి ఆరోగ్యం, తెరపై ఫిట్‌గా కనిపిస్తామనే ఆత్మవిశ్వాసం ఉంటే కథానాయకులకు వయసు ఏమాత్రం సమస్య కాబోదని చెప్పారు. స్టార్‌డమ్ సంపాదించుకున్న హీరోలు ఇండస్ట్రీలో చాలా కాలం రాణిస్తారు కాబట్టి ఈ విషయం గురించి ఆలోచించొద్దన్నారు. ఆయన మాట్లాడుతూ 'ఈ ట్రెండ్ ఇండస్ట్రీలో ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. ఆరోగ్యం సహకరిస్తే వందేళ్ల వరకైనా నటించొచ్చు. నటీనటులకు పాత్రల ఎంపిక చాలా ప్రధానం. క్యారెక్టర్‌లో కంఫర్టబుల్‌గా ఫీల్ అవడం ముఖ్యమైన అంశం. వీటి ఆధారంగానే తమ పక్కన నటించే వారి గురించి నిర్ణయం తీసుకోవాలి. ప్రేక్షకుల ఆదరణ ఉంటే ఇలాంటి విషయాల గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని చెప్పారు. ఇటీవలే ఆయన పాన్ ఇండియా ఫాంటసీ చిత్రం 'బరోజ్' ప్రేక్షకుల ముందుకొచ్చింది.

# 2025 లక్కీ ఇయర్ : నిధి అగర్వాల్

వచ్చే ఏడాది ఆడియన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్నది అందాలభామ నిధి అగర్వాల్. ఒకే ఏడాది ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పానిండియా సినిమాల్లో ఆమె మెరవనున్నది. అందులో ఓ సినిమా పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' కాగా, రెండో సినిమా ప్రభాస్ 'రాజా సాబ్'. ఈ సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'పవన్ సార్‌తో 'హరిహర వీరమల్లు'లో నటించడం చాలా ఆనందంగా ఉంది. అసలు ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వకారణం కూడా. ఇక 'రాజా సాబ్'లో ప్రభాస్ సార్‌తో కలిసి నటించడం మరిపోలేని అనుభూతి. సినిమాకోసం టీమ్ మొత్తం డెడికేటెడ్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. అందుకే 2025 నా లక్కీ ఇయర్. వీటితో పాటు వచ్చే ఏడాది తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తున్నాను. వాటి గురించి త్వరలో తెలియజేస్తా.' అన్నారు నిధి అగర్వాల్.



# ఈ ఏడాదిలో ఇదే బెస్ట్ మూవీ.. జాన్వీ కపూర్

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్ . ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా ఈ చిత్రానికి బాలీవుడ్ స్టార్ నటి జాన్వీకపూర్ రివ్యూ ఇచ్చారు. ఈ ఏడాది 'అమరన్' బెస్ట్ మూవీ అని పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'అమరన్' చిత్రాన్ని చూడటం కాస్త ఆలస్యమైనట్లు చెప్పుకొచ్చారు. ఈ చిత్రంలోని ప్రతీ సన్నివేశం తన హృదయాన్ని కదిలించిందని.. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించినట్లు జాన్వీ తన స్టోరీస్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.